# పల్లెలు పచ్చబడ్డాయి

◆ గ్రామగ్రామాన సాగునీళ్లు పారించాం ◆ వంట కష్టాలను దూరం చేయడానికే గ్యాస్‌ధర తగ్గింపు ◆ సౌభాగ్యలక్ష్మి పథకంతో మహిళలకు రూ.3వేలు

◆ ఆసరా పింఛన్ పెంచుకుంటూ రూ.5016లకు.. ◆ చుక్క వర్షం లేకున్నా చెక్‌డ్యాంలు, చెరువుల్లో పుష్కలంగా నీరు ◆ వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి

◆ వనపర్తి మండలంలోని అచ్యుతాపురం, రాజపేట, పెద్దతండా, కందిర్యీతండా, కాశీంనగర్, ఎర్రగట్టు తండా, నాగమ్మతండాల్లో ఎన్నికల ప్రచారం



రథంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి, నవంబర్ 22: నాడు కాంగ్రెస్ పాలనలో నియోజకవర్గంలో ఏ గ్రామం చూసినా కరువు తాండవించేదని.. నేడు తెలంగాణ వచ్చాకే ఎక్కడచూసినా ఈ పదేండ్లలో సాగునీళ్ల రాకతో పచ్చని పైర్లతో కళకళలాడుతుందని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండలంలోని ఆయా గ్రామసర్పంచులు శారధా, జ్యోతి, జయరాములు, మురళీ, ఎంపీటీసీలు రాజేశ్వరి, ధర్మనాయక్‌తో కలిసి అచ్యుతాపురం, రాజపేట, పెద్దతండా, కందిర్యీతండా, కాశీంనగర్, ఎర్రగట్టు తండా, నాగమ్మతండాలో ప్రచారం రథంపై పర్యటించి కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. బ్యాలెట్ బాక్స్‌లో వరస సంఖ్యలో 2వ నెంబర్‌కు బటన్ నోక్కాలని కోరారు. సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో వ్యవసాయశాఖ మంత్రిగా అవకాశం వచ్చిందని, దానికి కృతజ్ఞతగా తెలంగాణ వ్యవసాయ రంగాన్ని దేశం చూపు తెలంగాణవైపు చూసేలా పనిచేశానన్నారు. తెలంగాణ రాకముందుకు గత ప్రభుత్వాలు ఆసరా పింఛన్‌ను రూ.200లు మాత్రమే ఇచ్చారని, సీఎం కేసీఆర్ దాన్ని వెయ్యి, మరో విడుతలో రూ.2 వేలకు పెంచారన్నారు. మళ్లీ తెలంగాణ ప్రభుత్వం వచ్చాక విడుతల వారీగా రూ.5016కు పెంచుకుందామన్నారు. అలాగే రైతులకు అందించే రైతు బీమా మాదిరిగానే ప్రతిఇంటి పేద కుటుంబాలకు రూ.కేసీఆర్ బీమాతో రూ.5లక్షల ఇన్సూరెన్స్ అమలు చేస్తామన్నారు. ప్రతి మహిళకు తన కుటుంబ అవసరాల నిమిత్తం ప్రతినెలా సౌభాగ్యలక్ష్మి పథకం కింద రూ.3వేలు, గృహలక్ష్మి పథకం ద్వారా మహిళల పేరిట పేదింటి కుటుంబాలకు ఇండ్లస్థలాలు లేని వారికి పట్టాలు ఇచ్చి రూ.3.5 లక్షలు ఇంటి నిర్మాణానికి అందజేయనున్నదన్నారు. వంటింటి మహిళల వంట బాధలు పోగొట్టడానికి తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ సబ్సీడి కింద రూ.వేయి ఉన్న దానిని రూ.400లకే అందించనున్నామన్నారు. వీటన్నింటినీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎట్ల పెరుగుతుందో అట్లాగే సీఎం కేసీఆర్ మరిన్ని పథకాలను పెంచుకుంటూ పోతారన్నారు.

### కష్టాలు కొనితెచ్చుకోవద్దు


ఆరు రాష్ట్రాల్లో ఆధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతుబంధు, రైతు బీమా, 24గంటల కరెంటు ఎందుకు అమలు చేయడం లేదో చెపాలని కాంగ్రెస్ నాయకులను అడగాలని ప్రజలకు తెలియజేశారు. రైతులకు 24గంటల కరెంట్ ఇస్తుంటే, మేము వస్తే వ్యవసాయానికి 3గంటల కరెంట్ మస్తావుతది, 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకుంటే గంటలోపే పొలం పారుతదని చెప్పుతున్నారు. గతంలో 10హెచ్‌పీ మోటర్లతో రైతులు ఎన్ని ఆరిగోసలు పడ్డారో తెలుసని, మళ్లీ రైతులను ఆరిగోసపెట్టేందుకు వీళ్లకు అధికారం ఇవ్వలంట అని తెలిపారు. ఐదెకారల్లోపు రైతులకు బ్యాంకర్లు రూ.లక్ష మాత్రమే పంటరుణం ఇస్తారని, కాంగ్రెస్ వస్తే రూ.2లక్షలు రుణమాఫీ చేస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

### అభివృద్ధిని పరుగెత్తించాం..

2018లో ఎమ్మెల్యే గెలువక ముందే రాష్ట్రంలో జిల్లా ఏర్పాట్లలో వనపర్తిని కూడా చేర్చాలని సీఎం కేసీఆర్‌తో పట్టుపట్టి సాధించుకున్నామన్నారు. జిల్లాకు కావాల్సిన వసతులను వెనువెంటనే మంజూరు చేయించుకోవడంతో వనపర్తికి ఓ ప్రత్యేకత సంతరించుకుందన్నారు. జిల్లా ఏర్పాటుతో ఎంతో మందికి ఉపాధి అవకాశాలు మెరుగుపడ్డాయన్నారు. పట్టణ కేంద్రానికి ఎన్నో కొత్త ప్రాజెక్టుల రాకతో యువతకు ఉపాధి అవకాశాలు లభించాయన్నారు. మరికొంత మందికి స్వయం ఉపాధి అవకాశాలతో వారే మరికొంత మందికి ఉపాధి అందిస్తున్నారన్నారు.

### ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తాం

నియోజకవర్గంలోని యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చేందుకు వారికి కావాల్సిన నైపుణ్య శిక్షణలు అందించేందుకు మరిన్ని ప్రణాళికలు రూపొందించామని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో పట్టణ కేంద్రంలోని అఖిల్ గౌడ్, పవన్, శివ ఆధ్వర్యంలో 300మంది కాంగ్రెస్ యువకులు, ఖిల్లా ఘనపురం మండలం సల్కలాపూర్‌కు చెందిన మాజీ సర్పంచ్ బుచ్చిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో 16మంది, రాజపేటలో బీఆర్ఎస్ నాయకుడు మాధవ్‌రెడ్డి ఆధ్వర్యంలో 20మంది యువకులు మంత్రి నిరంజన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. దేశంలో యువతకు ఏదైన అవకాశం కల్పిస్తే వారు ఎవరెస్ట్ శిఖరాలైన తక్కువేనన్నారు. ఆ అవకాశాలను వనపర్తి జిల్లాకేంద్రంలో కల్పించే ఏర్పాట్లు చేస్తామన్నారు. అలాగే వారు ఎంచుకున్న రంగానికి సంబంధించి న్యాక్, యూత్ స్కిల్స్ సెంటర్ ఆధ్వర్యంలో శిక్షణ ఇప్పిస్తామన్నారు. రాష్ట్రంలో 90వేల ఉద్యోగ నోటిఫికేషన్లు వివిధ దశలో ఉన్నాయని తెలిపారు. రానున్న రోజుల్లో జిల్లా సరిహద్దులో పారిశ్రామిక వాడ ఏర్పాటు కానున్నదని, ఇప్పటికే జిల్లాలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ కూడా నిర్మాణం అవుతుందన్నారు. మరిన్ని పరిశ్రమల ఏర్పాటుకు కూడా ప్రణాళికలు తయారైనట్లు తెలిపారు. పరిశ్రమలే కాక ఐటీ సాఫ్ట్‌వేర్ రంగంలో కూడా ఉపాధి అవకాశాల కోసం ఐటీహబ్ ఏర్పాటుకు శంకుస్థాపన చేసుకున్నామన్నారు. ఈ ఎన్నికల్లో యువతకలిసి కట్టుగా పని చేసి కారు గుర్తుకు బ్యాలెట్‌లో వరుస సంఖ్యలో 2వ నెంబర్‌పై నొక్కాలని కోరారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు కూడా బీఆర్ఎస్‌కు ఓటు వేసేలా తెలపాలన్నారు . కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త ప్రమోద్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్,రాష్ట్ర సహకార యూనియన్ సభ్యులు తిరుమల మహేశ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మీడియా సెల్ కన్వీనర్ అశోక్, జిల్లా శిక్షణ తరగతుల కన్వీనర్ పురుషోత్తంరెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు వెంకట్రావ్, రఘువర్ధన్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర మార్కెట్ డైరెక్టర్ విజయ్‌కుమార్, నాయకులు సుదర్శన్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, రాము, నరేశ్, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, రమేశ్, పార్టీలో చేరిన యువకులు తదితరులు పాల్గొన్నారు.



మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ చేరిన పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ యువకులు

### మీ అందరికీ అండగా ఉంటా

పెద్దమందడి, నవంబర్ 22: ప్రజలు ఎలాంటి బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదని మీకందరికీ అండగా నేనుంటానని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం మండలంలోని మంగంపల్లి, మంగంపల్లితండాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామానికి వచ్చిన మంత్రి నిరంజన్‌రెడ్డికి గ్రామస్తులు పూలు జల్లుతు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. అనంతరం జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎవరు ఎన్ని అపోహలు సృష్టించిన మంత్రి నిరంజన్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలువబోతున్నారన్నారు. పెద్దమందడి మండలానికి ఎంపీపీ లేకపోయిన జెడ్పీ చైర్మన్‌గా మంత్రి ఆశీస్సులతో పెద్దమందడి మండల బాధ్యతలు తీసుకొని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వేణు, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు రాజాప్రకాశ్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

◆ కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి, నవంబర్ 22: నియోజకవర్గంలో ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తేజస్‌నంద లాల్ పవార్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్‌లో కేంద్ర ఎన్నికల డిప్యూటీ కమిషనర్ నితీష్ వ్యాస జిల్లా ఎన్నికల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు వనపర్తిలో 43,334 ఎపిక్ కార్డులు పోస్టులో పంపించామన్నారు. మరో 5,056 కొత్త ఎపిక్ కార్డులు ప్రింటింగ్‌కు ఇచ్చామని, వచ్చిన వెంటనే పంపిణీ చేస్తామన్నారు. జిల్లాలో హోమ్ ఓటింగ్ ప్రారంభమైందన్నారు. పోలింగ్ సిబ్బంది దివ్యాంగులు, వృద్ధుల ఇంటి వద్దకు వెళ్లి పోస్టల్‌బ్యాలెట్‌లో ఓటింగ్ వేయిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో వంద శాతం ఓటర్లుకు స్లిప్‌లు పంపిణీ చేశామన్నారు. ఈనెల 30న జరిగే పకడ్బందీగా, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో పద్మావతి, అధికారులు తదితరులు వీసీలో పాల్గొన్నారు.

### ఎన్నికల ప్రక్రియపై ప్రజల నమ్మకాని నిలబెట్టాలి



మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాస్వామ్యంలో ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకం, నిష్పక్షపాతం, పారదర్శకంగా నిర్వహించడంలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులదే కీలక పాత్ర ఉంటుందని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన పీవో, ఏపీవోలకు రెండో విడుత శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ పై ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుడానికి ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించడం అవసరమని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో 351 మంది పీవో, ఏపీవోలకు మాస్టర్ ట్రైనర్స్‌లతో శిక్షణ అందించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి ట్రైనింగ్, మేనేజ్‌మెంట్, నోడల్ అధికారి ఈవీఎం మేనేజ్‌మెంట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**USHODAYA COLLEGE OF EDUCATION**

(Recognised by N.C.T.E. – New Delhi and Affiliated to Palamuru University - Mahabubnagar)
SRINIVASAPUR, WANAPARTHY - 509 103, WANAPARTHY – DISTRICT, TELANGANA STATE.

COLLEGE CODE : USWP

SPOT ADMISSIONS INTO B.Ed. COURSE FOR THE ACADEMIC YEAR 2023-2024.

The following Candidates allotted by Convener TS Ed.CET- 2023, has not reported to the college till date. He/She has to report the college on or before **29-11-2023 at 5 P.M**. otherwise his/her admission will be treated as cancelled and vacancy will be filled with eligible candidates in Spot Admissions on **01-12-2023 at 11:00 A.M. to 5:00 P.M.** in the college premises.

| Sl. No. | Rank | H.T. No. | Name | REG | Caste | Sex | Allotment Details | Phase | Methodology |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 14167 | 2326201081 | P ANUSHA | OU | BC-D | F | REG_BCD_OU_GEN | Special Round | BIOLOGICAL SCIENCES |
| 2 | 19409 | 2316202124 | P SHIREESHA | OU | BC-D | F | REG_BCB_OU_GEN | Special Round | BIOLOGICAL SCIENCES |
| 3 | 22548 | 2335301248 | THALAKANTI SUSHMA | OU | OC | F | REG_OPEN_OU_GEN | Special Round | SOCIAL STUDIES |

and Forty Seven (47) Seats are not allotted to our college from TS Ed.CET- 2023. Therefore Total Vacant Seats: 50 Seats.
**- Correspondent: Dr. K.Krishnaiah.**

Contact : 7013143717.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**

**DAYAPALLY RAVIKUMAR REDDY @ SHARE RAVIKUMAR REDDY** S/O **DAYAPALLY VENKAT REDDY @ SHARE VENKAT REDDY,** age 52 Yr., Occ: Private Employee, R/o H.No.3-27, Dayapally, Suraram Village, Koilkonda Mandal, Mahabubnagar - District 509371, As such in Aadhar Card my name is record as **DAYAPALLY RAVIKUMAR REDDY,** but in HDFC Life Policy No. **00290615** my named is recorded as **SHARE RAVIKUMAR REDDY** the said and **DAYAPALLY RAVI KUMAR REDDY** and **SHARE RAVIKUMAR REDDY** is the one and the same person.

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.

NT-314452

**PLOT FOR SALE**

★ EMI Plots in Jadcherla, MUDA Approved Layout గజం: రూ. 8,000/-లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో, రూ. 10,000/-కే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి॥. 7780483434.

NT-314453

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.

NT-314461

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794